ప్రజాశక్తి

శనివారం 1 నవంబరు 2025

8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా

అంబేద్కర్ స్మృతివనం కార్మికుల ఆందోళన ఉద్రిక్తం

- వేరే కార్మికులతో పనిచేయించే ప్రయత్నానికి అడ్డుకట్ట
- ఉన్నతాధికారులను నిలదీసి వినతిపత్రాలు సమర్పణ
- పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిపిఎం నేత బాబురావు డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్మృతి వనం కాంట్రాక్ట్ కార్మికులకు 9 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం, కాంట్రాక్టు వైఖరిని నిరసిస్తూ అంబేద్కర్ స్మృతివనం మెయిన్ గేట్ వద్ద శుక్రవారం సిఐటియు, కెవిపిఎస్ ఆధ్వర్యాన కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన నిర్వహించారు. విఎంసి అధికారులు, పోలీసులు అధికారులు గత రాత్రి నుండి పారిశుధ్య కార్మికులను పెట్టి స్మృతివనాన్ని శుభ్రం చేసేందుకు చేసిన ప్రయత్నాన్ని కార్మికులు అడ్డుకున్నారు. అంబేద్కర్ స్మృతి వనం కాన్ఫరెన్స్ హాలులో ఉన్నత స్థాయి అధికారులు ఏర్పాటు చేసుకున్న సమావేశం కూడా కార్మికులు అడ్డుకున్నారు. తమ వేతనాల సంగతి తేల్చాలని ఉన్నతస్థాయి అధికారులను నేతలు, కార్మికులు నిలదీశారు. కలెక్టరేట్లో జరిగిన సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మల్లికార్జునరావు, వివిధ శాఖల ఉన్నత స్థాయి అధికారులను కలిసి వినతిపత్రం (మిగతా 2లో)



స్మృతివనం వద్ద కార్మికుల చేపట్టిన ఆందోళనలో సిపిఎం, కెవిపిఎస్, సిఐటియు నేతలు సిహెచ్.బాబురావు, అంద్ర మాల్యాద్రి, దుర్గారావు, ఎం.బాబురావు, వై.సుబ్బారావు తదితరులు; అజయ్ జైన్‌కు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు, నేతలు

ఆ ఇద్దరినీ పిలిచి మాట్లాడండి

- క్రమశిక్షణా కమిటీకి బాధ్యత అప్పగించిన సిఎం ?
- విజయవాడ ఎంపి, తిరువూరు ఎంఎల్ఎ విభేదాలపై ఆగ్రహం

ప్రజాశక్తి - తిరువూరు : విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు మధ్య నెలకొన్న విభేదాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.





మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు... పలువురు ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. కేశినేని, కొలికపూడి వ్యవహారంపై అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని పార్టీ క్రమశిక్షణా కమిటీకి అప్పగించినట్లు సమాచారం. ఎంపి, ఎంఎల్ఎను పిలిచి మాట్లాడాలని కమిటీకి సూచించినట్లు తెలిసింది. ఇద్దరు నేతల నుంచి వివరణ తీసుకొని తనకు నివేదించాలని, విదేశీ (లండన్) పర్యటనకు వెళ్లి వచ్చిన తర్వాత తానూ ఆ ఇద్దరితో మాట్లాడతానని నేతలతో చెప్పినట్లు సమాచారం. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఉపేక్షించేదిలేదని స్పష్టం చేసినట్లు తెలిసింది. విభేదాలు కొలిక్కి రాకపోతే కఠిన చర్యలకు వెనుకాడబోనని హెచ్చరించినట్లు తెలిసింది.



పునాదిపాడులో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్

పాడైన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీకి రైతుల వినతి

ప్రజాశక్తి - కంకిపాడు : దెబ్బతిన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్‌కు రైతులు విన్నవించారు. కృష్ణాజిల్లా కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామంలో ఆయన శుక్రవారం పర్యటించారు. మొంథా తుపానుకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ బాధిత రైతులెవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. పంట చేతికొచ్చే దశలో తుపాను కారణంగా చాలా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం పండించిన పంట చేతికి రాకుండా పోయిందన్నారు. రంగు మారిన, మొలకెత్తిన, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాజశేఖర్ స్పందిస్తూ తప్పకుండా రైతులకు న్యాయం చేస్తామన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. నష్టంపై అంచనాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎన్యురేషన్ యాప్ పనితీరును గ్రామ వ్యవసాయ సహాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, పామర్రు డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ స్వర్ణలత, మండల వ్యవసాయ అధికారి ఉషారాణి, గ్రామ వ్యవసాయ సహాయకులు వరప్రసాద్ పాల్గొన్నారు.

స్మృతివనం అభివృద్ధికి ప్రణాళికలు

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్



ప్రజాశక్తి - విజయవాడ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతివనం (సామాజిక న్యాయ మహా శిల్పం) విజయవాడ నగర పర్యాటకానికి మణిహారమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. నగరంలోని కలెక్టరేట్ శ్రీ ఏపీఎస్ రెడ్డి వీసీ హాల్‌లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.లావణ్య వేణి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు తదితరులతో కలసి ఆయన శుక్రవారం విజయవాడ నగరపాలక సంస్థ, ఏపీఐఐసీ, సాంస్కృతిక, సాంఘిక సంక్షేమ సమన్వయ శాఖల అధికారుల అభివద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం స్మృతివనాన్ని సందర్శిస్తున్న పర్యాటకులు, వారికి అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వనరుల సమర్థ వినియోగం తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా అజయ్ జైన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగ అభివద్ధికి కషిచేస్తోందన్నారు. ఈక్రమంలో పర్యాటకులకు మరింత మధురానుభూతులు మిగిల్చేలా అభివద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. పర్యాటకులకు ఇప్పుడు అందుతున్న సౌకర్యాలతో పాటు వారి సౌకర్యార్థ్యం చేపట్టే ఫుడ్ కోర్టు, చిన్నారుల ఆట స్థలం, ఆడిటోరియం, ఎక్స్‌పీరియన్స్ సెంటర్, మ్యూజియం తదితరాలకు సంబంధించిన అభివద్ధి పనులను పటిష్ట ప్రణాళికతో త్వరితగతిన పూర్తిచేయాల్సిన అవసరముందన్నారు. ఇందుకు అవసరమైన టెండర్ల ప్రక్రియను చేపట్టి, నియమ నిబంధనలకు అనుగుణంగా పూర్తిచేయాలన్నారు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ వైబ్రెంట్ విజయవాడతో పాటు జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు కషిచేస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనాన్ని భాగస్వామ్య పక్షాల సూచనల మేరకు మరింత అభివద్ధి చేసేందుకు, నిర్వహణ పరంగా లోటుపాట్లు లేకుండా చూసేందుకు చొరవ చూపుతున్నట్లు వివరించారు. ఈసమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ బాబ్జి, డిప్యూటీ జోనల్ మేనేజర్ అబ్దుల్ రహీం, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం.రమాదేవి, కేపీసీ ప్రాజెక్ట్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బ్యారేజికి కొనసాగుతున్న వరద

ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో 4,16,622 క్యూసెక్కులు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణా నది వరద ఉధృతి కొనసాగుతోంది. శుక్రవారం రాత్రి 9 గంటల సమయానికి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో 4 లక్షల 16 వేల 622 క్యూసెక్కుల నీటి ప్రవాహం కొనసాగుతోంది. బ్యారేజి వద్ద నీటి నిల్వ స్థాయి 12 అడుగులు కాగా, ప్రస్తుతం 12.5 అడుగులు ఉంది. దీంతో ఇరిగేషన్ అధికారులు కృష్ణా తూర్పు, పశ్చిమ ప్రధాన కాల్వలకు నీటి విడుదలను నిలిపివేసి వచ్చిన నీటిని వచ్చినట్లుగా సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. బ్యారేజి వద్ద 1వ నెంబరు ప్రమాద హెచ్చరికను జారీ చేశారు.



సమైక్యతా ర్యాలీలో సిపి ఎస్.వి.రాజశేఖరబాబు, డిసిపి సరిత

పోలీసు సిబ్బంది మానవహారం

అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం విజయవాడ నగరంలో మానవహారం, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీసుల ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో వారి త్యాగనిరతికి చిహ్నంగా శ్రద్ధాంజలి ఘటించారు. పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యాన బందర్ రోడ్డులోని డి.అడ్రస్స్ మాల్ వద్ద పోలీసు అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు మానవహారం నిర్మించారు. అనంతరం డి అడ్రస్స్ మాల్ వద్ద నుండి వ్యాస్ కాంప్లెక్స్ వరకు పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఐపిఎస్ వ్యాస్ విగ్రహం వద్ద ర్యాలీని ముగిస్తూ పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ జోహార్లు తెలియజేసి, రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమలో డిసిపిలు కె.జి.వి.సరిత, కె.తిరుమలేశ్వర రెడ్డి, ఎ.బి.టి.ఎస్.ఉదయారాణి, ఎస్.వి.డి.ప్రసాద్, ఎడిసిపిలు, ఎసిపిలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్‌లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150 జన్మదినాన్ని పురస్కరించుకుని ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖరబాబు అధ్యక్షతన ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియం నుండి బందర్ రోడ్డు మీదుగా డి.అడ్రస్స్ మాల్ వరకు సమైక్యతా రన్ నిర్వహించారు.

తుపాను బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్

ప్రజాశక్తి - నందిగామ : మొంథా తుపానుతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలంలో తుపాను దెబ్బతిన్న పత్తి, వరి పంటలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేలు, వరికి రూ.30 వేలు నష్టపరిహారం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కంటితుడుపు చర్యలు కాకుండా పూర్తిస్థాయిలో రైతులను ఆదుకోకపోతే వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. రంగు మారిన పత్తిని సిసిఐ కేంద్రాల ద్వారా నిబంధనలను సడలించి కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేవారు. క్వింటా పత్తిని రూ.8110కి కొనుగోలు చేయాల్సి ఉండగా, ఇప్పటికే దళారులు సిండికేట్‌గా మారి రూ.5 వేల నుండి 6 వేలకు కొనుగోలు చేయడంతో రైతులు నష్టపోతున్నారని, అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కౌలు రైతులకు కూడా ప్రభుత్వం నిబంధనలను సడలించి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరుచూరి రాజేంద్రబాబు, కౌలు రైతు సంఘం కార్యదర్శి పి.జమలయ్య, డిబిఎఫ్ నాయకులు బుట్టి రాయప్ప, రాష్ట్ర నాయకులు లంకా గోవింద రాజులు పాల్గొన్నారు.





ఆర్జా శ్రీకాంత్ ఇంటికి వెళ్లిన సిఎం చంద్రబాబు

విజయవాడ : కరెన్సీ నగర్‌లోని ఏపీ భవన్ (ఢిల్లీ) స్పెషల్ కమిషనర్ డాక్టర్ అర్జా శ్రీకాంత్ నివాసానికి శుక్రవారం విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజయవాడ ఎంపీ కేశినేని స్వాగతం పలికారు. అర్జా శ్రీకాంత్ తనయుడు డాక్టర్ రాజశేఖర్ వివాహం డాక్టర్ సౌమ్యతో ఈనెల 22న జరిగింది. నూతన వధూవరులకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.



ఫ్రైడే డ్రైడేపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ : దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి రక్షించుకునేందుకు ఫ్రైడే డ్రై డే నిర్వాహణతో ప్రజలకు అవగాహన కల్పించాలని విఎంసి కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశించిన నేపథ్యంలో శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. జెండా చెట్టు సెంటర్, వన్‌టౌన్ ప్రాంతాలలో విఎంసి సిబ్బంది ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇళ్లలో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దోమలు పెరగకుండా ఆంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ సోమరాజు పాల్గొన్నారు.

సామినేని రామారావుకు నివాళి



ప్రజాశక్తి - వత్సవాయి : తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి సామినేని రామారావు భౌతికకాయాన్ని శుక్రవారం ఆ పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు. కిరాయి గుండాల చేతిలో ఆయన హత్యకు గురయ్యారు. విషయం తెలుసుకున్న హనుమంతరావుతోపాటు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండపూడి చంద్రశేఖర్, తమ్మినేని రమేష్, తమ్మినేని రాంబాబు, కంచర్ల కొండయ్య తదితరులు సంఘటన స్థలానికి వెళ్లారు. భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.



ఆర్ఎస్ఐ రమణకు సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన ఆర్ఎస్ఐ ఎం.వి.వి.రమణ దంపతులను పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో శాలువాలతో సత్కరించారు. అడ్మిన్ డిసిపి కె.జి.వి. సరిత, డిసిపి ఎస్.వి.డి.ప్రసాద్, ఎఆర్ ఎడిసిపి కె.కోటేశ్వర రావు, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య తదితరులు పాల్గొన్నారు.





పాత్రికేయ కుటుంబాలకు ఆధార్ మేళా

విజయవాడ : అమరావతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యాన జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పాత్రికేయ కుటుంబాలకు శుక్రవారం ఆధార్ మేళా నిర్వహించారు. ఈ మేళాలో మొత్తం 51 మంది పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా ఆధార్ మేళా జరుగుతున్న తీరును పరిశీలించి, పాత్రికేయులతో మాట్లాడారు. డిజిటల్ ప్రపంచంలో వ్యక్తి డిజిటల్ ఐడిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం చాలా అవసరమని వివరించారు. ఈ విషయంలో ప్రెస్‌క్లబ్ అమరావతి చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అమరావతి ప్రధాన కార్యదర్శి సి సతీష్ బాబు, కోశాధికారి పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షుడు జీవీ నారాయణ, కమిటీ సభ్యులు శ్యాం సుందర్, మల్లేశ్వరరావు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు. సహకారమందించిన కలెక్టర్ లక్ష్మీశకు, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా అధికారి జ్యోతికి ధన్యవాదాలు తెలిపారు. అమరావతి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యాన త్వరలోనే పాత్రికేయ కుటుంబాలకు ప్రత్యేకించి పాస్‌పోర్ట్ మేళా ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఆధార్ సక్రమంగా ఉండేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. శనివారం కూడా ఈ ఆధార్ మేళా కొనసాగుతుంది. పాత్రికేయులు, వారి కుటుంబ సభ్యులు ఆధార్ కార్డుకు సంబంధించిన అన్ని సేవలనూ ఇక్కడ పొందవచ్చు. వేలిముద్రలు, ఐరిస్, ఫొటో, చిరునామా అప్ డేట్ చేయించుకోవచ్చు. ఆధార్ కార్డుల్లోని తప్పులు, అక్షర దోషాలు సరిచేయించుకోవచ్చు. ఇప్పటివరకూ ఆధార్ కార్డు లేని పిల్లలకు, పెద్దలకైనా గానీ కొత్తగా తీసుకోవచ్చు. ఈ సేవలు పొందగోరే పాత్రికేయులు, కుటుంబ సభ్యులు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరుకావాల్సి ఉంటుంది. వివరాలకు సతీష్ బాబు - 70137 27229, ఉపాధ్యక్షుడు జి.వి.నారాయణ - 99854 11034, కోశాధికారి పూర్ణచంద్రరావు - 99854 00905 లను సంప్రదించవచ్చు.

పోలీసుల సమైక్యతా రన్

ప్రజాశక్తి - విజయవాడ

నగరంలో ఎన్‌టిఆర్ జిల్లా పోలీసులు శుక్రవారం జాతీయ సమైక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా సమైక్యతా రన్ నిర్వహించారు. ఎఆర్ ఎడిసిపి కె.కోటేశ్వరరావు సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం విజయవాడ వ్యాస్ కాంప్లెక్స్ నుండి కలెక్టరేట్ వరకు, తిరిగి తిరిగి వ్యాస్ కాంప్లెక్స్ వరకు సమైక్యతా రన్ నిర్వహించారు. ఈ రన్‌ను డిప్యూటీ పోలీస్ కమిషనర్ ఎస్.వి.డి ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎసిపిలు, సిఐలు, పోలీస్ సిబ్బంది జాతీయ జెండాలను, వివిధ రకాల ప్లకార్డులను పట్టుకుని పాల్గొన్నారు.



అనంతరం ప్రతిజ్ఞ చేశారు.

పటేల్ చిత్రపటానికి పూలమాలలు

భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం డిసిపి కె.జి.వి.సరిత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్మృతివనం కార్మికుల ఆందోళన ఉధృతం

(మొదటి పేజీ తరువాయి)

అందజేశారు. అయినా స్పష్టమైన హామీ ఇవ్వకుండా ఆలోచిస్తామని దాటవేసే ప్రయత్నం చేసిన అధికారుల తీరుతో కార్మికులు ఆందోళన కొనసాగించారు. జీతాల సమస్య పరిష్కారం కాకపోతే రిలే నిరాహార దీక్షలకు దిగుతామని కార్మికులు హెచ్చరించారు. కార్మికులు చేపట్టిన ఆందోళనలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కాజ సరోజ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా సిహెచ్.బాబురావు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 150 అడుగుల విగ్రహం ఏర్పాటుచేసి సామాజిక న్యాయం చేస్తామని చెప్పి స్మృతి వనంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు 9 నెలలు పెండింగ్ వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అంబేద్కర్ స్మృతి వనం కాంట్రాక్ట్ కార్మికులు పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు అండగా ఉంటామని చెప్పి మోసం చేస్తోందన్నారు. నెల రోజుల నుండి వేతనాల సమస్యపై కార్మికులు సమ్మె చేస్తుంటే అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. అనేకమార్లు ప్రభుత్వ అధికారులకు, కాంట్రాక్టర్‌కు సమస్య విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు 9 నెలలు జీతాలు ఇవ్వకపోతే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, కలెక్టర్, విఎంసి కమిషనర్ జోక్యం చేసుకొని కార్మికుల వేతన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు ఇవ్వకపోతే భవిష్యత్తులో అంబేద్కర్ స్మృతి వనం మొత్తం బంద్ చేసి ఆందోళన ఉధతం చేస్తామని బాబురావు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి జి.క్రాంతి కుమార్, ఐద్వా జిల్లా కార్యదర్శి కాజ సరోజ, సిఐటియు నాయకులు ఎం.బాబురావు, వై.సుబ్బారావు, ఎం.సోమేశ్వరరావు, బి.లక్ష్మణ, జి.కొండ, అంబేద్కర్ స్మృతి వనం కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.



ఘనంగా సర్దార్ 150వ యూనిటీ మార్చ్ ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ : సర్దార్ వల్లభాయ్ పటేల్ మహోన్నతుడని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ (జాతీయ సమైక్య దినోత్సవం)లో భాగంగా శుక్రవారం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి బెంజ్ సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. ఈ ర్యాలీని ఎంపి జెండా ఊపి ప్రారంభించారు. ఐజిఎంసి స్టేడియంలో జరిగిన సమావేశంలో అతిథులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం దేశ ఐక్యతను సాధించిన మహానేతగా ఆయనకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, మై భారత్ జిల్లా యువ అధికారి సుంకర రాము, జిల్లా యువ సంక్షేమ అధికారి యు శ్రీనివాసరావు, జిల్లా యువ సంక్షేమ శాఖ మేనేజర్ డి సుబ్బారావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏ శ్రీరామ్ పాల్గొన్నారు

వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు : పామర్రు మండలం ఉరుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద మొంథా తుఫాన్ బాధితులకు ప్రభుత్వం అందించిన నిత్యావసర సరుకులను శుక్రవారం పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తన చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చందు, జిల్లా టిడిపి సహాయ కార్యదర్శి చాట్ల పెద రమేష్, మండల టిడిపి సహాయ కార్యదర్శి సందీప్, పామర్రు పట్టణ టిడిపి కార్యదర్శి మంతెన రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పామర్రు లోని ఎడ్ల అప్పారావు రేషన్ షాపుల దగ్గర ప్రభుత్వం అందించిన నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ ప్రారంభించారు. మండల జనసేన అధ్యక్షులు గుంప గంగాధరరావు,రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కొనపు రెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **ఉంగుటూరు - (బాపులపాడు) :** మొంథా తుఫాన్ కారణంగా వీరవల్లి గ్రామంలోని పునరావాస కేంద్ర బాధితులు పునరావాస కేంద్రం నుండి తిరిగి తమ నివాసాలకు వెళ్తున్న సుమారు 17 కుటుంబాలకు శుక్రవారం సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు తహసీల్దార్ మురళీకృష్ణ, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, సర్పంచ్ పిల్లా అనిత తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి -నందివాడ :** మండలంలోని నందివాడ గ్రామంలో పదో నెంబర్ రేషన్ షాప్ వద్ద శుక్రవారం మొంథా తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు తహశీల్దార్ గురుమూర్తిరెడ్డి తెలిపారు. టిడిపి మండలపార్టీ అధ్యక్షులు దానేటి సన్యాసిరావురావు, సిహెచ్. సీతయ్య, చాట్రగడ్డ రవికుమార్, అందుగుల ఏసు పాదం, ఆర్ ఐ గణేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన 35 కుటుంబాలకు నిత్యావసరాలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక కుటుంబానికి అందజేసిన 25 కేజీల బియ్యం, ఐదు రకాల నిత్యవసర సరుకులు శుక్రవారం సాయంత్రం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వర్రావు (చిన్నా), సర్పంచ్ ముప్పానేని రవి ప్రసాద్ పంపిణీ చేశారు. వీఆర్ఓ గోపి, ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు కొండవీటి నాని పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిరంతర పర్యవేక్షణ, అధికారుల ముందస్తు చర్యలతో గుడివాడలో మెరుగైన పరిస్థితులు నెలకొన్నాయని ఎన్‌టిఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. మొంథా తుఫాను బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకుల కిట్లను ఆర్డిఓ బాలసుబ్రహ్మణ్యం, కూటమి నాయకులతో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. ఆర్‌డిఓ బాలసు బ్రహ్మణ్యం, టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ, చేకూరు జగన్మోహనరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రవికుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు తహసీల్దార్ కార్యాలయంలో తుపాను బాధితులు 192మందికి బియ్యం, కూరగాయల కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. జెడ్పీటీసీ మాజీ అధ్యక్షుడు కొనరాజు బాపయ్య చౌదరి, వెనిగండ్ల రామకృష్ణ(నాని), చేకూరు జగన్మోహనరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవికుమార్, పోలవరపు వెంకట్రావు, వల్లభనేని రంగబాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) :** మొంథా తుఫాను బాధితులకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం తరఫున ప్రకటించిన నిత్యావసర సరుకులు, నగదు సహాయాన్ని శుక్రవారం గన్నవరం మండలంలోని పునరావాస కేంద్రాల్లో గల 172 కుటుంబాలకు గన్నవరం మండల తహసీల్దార్ కె.శివయ్య నేతృత్వంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గూడవల్లి నరసింహరావు, గన్నవరం మండల టీడీపీ అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో వైద్యఆరోగ్య సిబ్బందికి గాయాలు

- వైద్య సేవలను పర్యవేక్షించిన డిఎంహెచ్ఓ



వైద్య సేవలను పరిశీలిస్తున్న డిఎంహెచ్ఓ యుగంధర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమావేశానికి వచ్చి తిరిగి వెళుతూ ప్రమాదానికి గురైన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ అసిస్టెంట్‌కు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.యుగంధర్ దగ్గరుండి వైద్యం చేయించిన సంఘటన శుక్రవారం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాకార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నిర్వహించిన నెలవారి సమీక్ష సమావేశానికి హాజరైన పెనమలూరు పిహెచ్ సి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ అసిస్టెంట్ లు సమావేశం ముగిసిన అనంతరం తిరిగి ప్రయాణంలో నిడుమోలు వద్ద కుక్క అడ్డు రావడంతో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇరువురు ప్రమాదానికి గురయ్యారు. విషయాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దృష్టికి తీసుకు రాగా స్పందించిన ఆయన వెంటనే వారిరువురుని మచిలీపట్నం సర్వజన ఆసుపత్రికి తరలించి దగ్గరుండి వైద్యం సేవలు అందించేలా కృషి చేశారు. దీంతో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

వరికి రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : మొంథా తుఫానుతో భారీగా వరి పంట చేలకు నష్టం వాటిల్లిందని చిన్న సన్నకారు రైతులతో పాటు కౌలు రైతులు కూడా ఆర్థికంగా నష్టపోయారని ఉయ్యూరు మండల రైతు సంఘం అధ్యక్షులుఅన్నే సుబ్బారావు అన్నారు. శుక్రవారం రైతులు కౌలు రైతులతో కలిసి మండల వ్యవసాయ శాఖ ఏఈఒకు వినతిపత్రం సమర్పించారు. తుఫాను బీభత్సానికి గురైన వరి పంటకు ఎకరానికి 25 వేల రూపాయలు పరిహారం ఇప్పించాలని ఆయన కోరారు. ఈ క్రాప్ నమోదు చేసుకోని కౌలు రైతులు మండలంలో చాలామంది ఉన్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం షరతులు లేకుండా నిబంధనలను సడలించి రైతులందరికీ పరిహారం ఇప్పించాలని ఆయన అన్నారు. అనగాని శ్రీనివాసరావు ఎలమంచిలి సుధీర్ నల్లూరి రమేష్ బోయిన శ్రీనివాసరావు తోటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం కాజ గ్రామంలో శుక్రవారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మూలంగా ఉప్పల రామయ్యకు చెందిన తాటాకుల పూరి ల్లు, పశువులపాక దగ్ధమయ్యాయి. మొవ్వ అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఆఫీసర్ కె వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో మంటలను అదుపు చేశారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ డి. సుధారాణి రైతులకు వివరించారు. ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తల బృందం శుక్రవారం చల్లపల్లి మండలం పాగోలు గ్రామంలో పర్యటించి అకాల వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై క్షేత్ర సందర్శనలు చేశారు. ప్రస్తుత కాలంలో వరి పంట గింజ పాలు పోసుకునే దశ వరకు ఉందని, ఈ అకాల అధిక వర్షాలకు పంట దెబ్బతిని తాలు గింజలు ఏర్పడే అవకాశం ఉందని ఆమె రైతులకు వివరించారు. ఈ వర్షాలకు మాని పండు తెగులు ఆశించే ఆస్కారం ఉంటుందని, వ్యాప్తి నివారణకు వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత ప్రోపికోనజోల్ 200 మి లీ ఎకరానికి చెప్పిన పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ అధిక ఉష్ణోగ్రతల వలన దోమ ఉధతి కూడా పెరిగే అవకాశం ఉన్నందున పైమెట్రోజెన్ 120 గ్రా. లేదా డైనోటేఫ్యూరాన్ 80 గ్రా ఎకరానికి చొప్పున పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డా. రేవతి, మండల వ్యవసాయ అధికారి మురళి కృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తల బృందం స్థానిక మోపిదేవి మండలంలోని వెంకటాపురం, పెదకల్లేపల్లి గ్రామాలలో అకాల వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై క్షేత్ర సందర్శనలు చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల సమన్వయ కర్త డా డి సుధా రాణి, శాస్త్రవేత్త డా. రేవతి, మండల వ్యవసాయ అధికారిణి హెప్సీబా రాణి, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

శైవక్షేత్రాలకు ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కార్తీకమాసం పురస్కరించుకుని ప్రసిద్ధ శైవ క్షేత్రాలైన పంచారామాలకు ప్రత్యేక ఆర్‌టిసి బస్సులను నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా శాఖాధికారి కె.వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రతి శనివారం రాత్రి, ఆదివారం రాత్రి, అలాగే కార్తీక పౌర్ణమి రోజున అరుణాచలం దర్శించేలా, విశిష్ట శైవ క్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులతో పాటు యాగంటి, మహానంది, శ్రీశైలం ఆలయాలను ఒకటిన్నర రోజులలో దర్శనం (త్రిలింగ దర్శిని ప్యాకేజీ) లభించేలా, వీటితో పాటు మంత్రాలయం మరియు వాడపల్లి వంటి పలు పుణ్య క్షేత్రాలకు స్పెషల్ బస్సులు నడుపడానికి ప్రణాళికలు సిద్ధంచేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో నవంబరు 1వ, 2వ తేదీలలో కృష్ణా జిల్లా పరిధిలోని అవనిగడ్డ, మచిలీపట్నం, గుడివాడ, గన్నవరం,ఉయ్యూరు డిపోల నుండి "పంచారామాలు" దర్శనమునకు బయలుదేరే విధంగా స్పెషల్ సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు. అలాగే నవంబరు 3వ, 4వ తేదీలలో కార్తీక పౌర్ణమి సందర్భంగా "అరుణాచలం" ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు. టికెట్లు బుక్ చేయదలచిన వారు సంబంధిత డిపో మేనేజర్లను సంప్రదించాలన్నారు.

కృష్ణావరదపై అప్రమత్తంగా ఉండాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా శుక్రవారం తోట్లవల్లూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలతోపాటు ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణానది పరవళ్లుతొక్కుతోందని, ఈ నేపథ్యంలో నీటి ప్రవాహం పెరుగుతుందని, ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని కుమార్ రాజా సూచించారు. ప్రస్తుతం కృష్ణానదిలో మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందని, లక్షలాది క్యూసెక్కుల నీటిని ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువనకు విడుదల చేస్తున్నారన్నారు. ఈ నీరు పల్లపు ప్రాంతాలను ముంచెత్తే ప్రమాదం ఉందని, లంక గ్రామాల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తుపాను వల్ల తోట్లవల్లూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోను వరి, వాణిజ్య పంటలకు తీవ్రనష్టం వాటిల్లిందని, అయినా, ఎవరూ ఆందోళన చెందవద్దని, తుఫాను ప్రభావం తగ్గిన తరువాత అధికారులు పంట నష్టం అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించి సాయమందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, కే.డి.సి.సి బ్యాంకు చైర్మన్ గుత్తా రాము, వంశీ కృష్ణ రెడ్డి, లుక్కా రేణుక రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొరిపర్తి గోపయ్య, వల్లూరు రాంబాబు ,తోట సాయి పాల్గొన్నారు.

డ్రైనేజీలో పూడికను తీయించాలి

ప్రజాశక్తి-మొవ్వ : తుపాను ప్రభావంతో వరి చేలలో నీరు నిల్వ ఉన్నాయని, మళ్లీ నిడుమోలు గ్రామపంచాయతీలో ఎస్టీ కాలనీలో ఉన్న చెరువులో నీటిని మురుగు కాలువకు మళ్లించడం వల్ల వరి పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతుసంఘం నాయకులు అన్నారు. శుక్రవారం మురుగునీటి కాలువను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీ వారు చెరువులో ఉన్న నీటిని మురుగు డ్రైనేజీ కాలువలో కలిపే ముందు డ్రైనేజీలో పేరుకుపోయిన పూడికను వెంటనే తొలగించాలని కోరారు. రైతు సంఘం నాయకులు మద్దుల బసవరావు, నీటి సంఘం నాయకులు జొన్నలగడ్డ రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వరరావు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం రంగు మారకుండా ప్రోపికొనజోల్ పిచికారీ చేయాలి

- వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ధాన్యం రంగు మారకుండా ఉండేందుకు ప్రోపికొనజోల్ పిచికారి చేయాలని అలాగే వరి కంకులలో మొలకలు కనబడితే ఉప్పు నీటిని పిచికారి చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.యం.గిరిజా రాణి, డా.కే.నాగేంద్ర రావు, కే వి.కే, డా.యం.వెంకట లక్ష్మీ, డా.జే. యశ్వంత్ కుమార్‌లు తెలిపారు. శుక్రవారం మచిలీపట్నం మండలంలోని వాడపాలెం, ఐపిటి పాలెం, వాడగోయ్య గ్రామాలలో ముంపు బారిన పడిన చౌడు వరిపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంటీయూ 1262, బీపీటీ 5204 వరి రకాలు పూత, పాలుపోసుకునే దశలో ఉన్నాయన్నారు. నిలబడి ఉన్న పొలాల్లో తాలు గింజలు ఏర్పడే అవకాశం ఉందని, ధాన్యం రంగు మారకుండా, మానిపండు, మాగుడు తెగుళ్ళ వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. ఈ రకాల వరి పడిపోతే పొలాలలో



పంటలు పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు

నీటిని అంతర్గత కాలువల ద్వారా తొలగించాలని సూచించారు. నిలబడి, పడిపోయిన పొలాల్లో గింజలు రంగు మారకుండా, తెగుళ్ళ వ్యాప్తి నివారణకు ఎకరానికి 200 మి.లీ. చొప్పున ప్రోపికోనజోల్ పిచికారీ చేసుకోవాలన్నారు. నిలిచిన, పడిపోయిన వరి వంటలో కంకిలో మొలకలు కనపడితే పొలాల్లో నీరు బయటకు తీసేసి 5 శాతం ఉప్పు ద్రావణం (50) గ్రాముల కల్లు ఉప్పు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవా లన్నారు. తద్వారా మొలకెత్త డాన్ని, రంగుమారడాన్ని అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మండలం వ్యవసాయ అధికారి ఎం రాంకుమార్, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ శివారు పల్లెపాలెం గ్రామానికి చెందిన మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్, ఆర్డీవో స్వాతి చేతుల మీదుగా 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, బంగాళాదుంపలు, కందిపప్పు, పంచదార, నూనె, ఉల్లిపాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దాసరి విజయకుమార్ గ్రామ పంచాయతీ పరిధిలో వరద ప్రభావం కారణంగా పులిగడ్డ పల్లిపాలెంలో 400 ఎకరాలు రైతులు సాగు జీవనం జీవనం సాగిస్తున్నారని, వరద కారణంగా గండిపడి వరద నీరు పంట పొలాల్లోకి వచ్చి పంటలకు నష్టం జరిగిందని తెలిపారు. ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, తాసిల్దార్ కే నాగ మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులి గడ్డ పిచ్చి ఈశ్వరరావు ,ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మొవ్వ మండలంలో 22 ఇళ్లకు నష్టం

ప్రజాశక్తి-మొవ్వ : మొంథా తుఫాను సందర్భంగా వీచిన బలమైన గాలులకు కురిసిన భారీ వర్షానికి మొవ్వ మండలంలో 22 ఇళ్ళు దెబ్బతిన్నట్లు తాహశీల్దార్ కే మస్తాన్ వెల్లడించారు. మొవ్వలో ఏడు, పెదపూడి, కోసూరు లో మూడేసి చొప్పున, కాజ, చినముత్తేవి, కూచిపూడి లలో రెండేసి చొప్పున, అవురుపూడి, భట్లపెనుమర్రు, బార్లపూడి లలో ఒక్కొక్క ఇల్లు దెబ్బతిన్నట్లు ఆయన తెలిపారు. తుఫానుకు దెబ్బతిన్న ఇళ్ల వివరాలను కృష్ణా జిల్లా కలెక్టర్ నివేదిక పంపినట్లు ఆయన వివరించారు.

తుపాను బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : మొంథా తుపాను కారణంగా 38వ డివిజన్ కొట్టేటి కోటయ్య వీధిలో కొండ రాళ్ళు జారీ పడి ఇళ్ళు దెబ్బతిన్న కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని డివిజన్ వైసిపి కార్పొరేటర్ రహంతున్నిసా కోరారు. శుక్రవారం పశ్చిమ ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో షేక్ ఇంతియాజ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం౦ ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 38వ డివిజన్ కొండ ప్రాంతం కొట్టేటి కోటయ్య వీధిలో అద్దెకు నివసిస్తున్న షేక్ కరీముల్లా, షకీలా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నేతలు షేక్ హయత్ షరీఫ్,షేక్ నజీర్, కెన్నెడీ, పొదిలి చంటిబాబు, ఆర్ విజయ్, షేక్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పశ్చిమం 44వ డివిజన్లో కొండబడి నుండి నారిండి వారి వీధి వరకు రూ.5 లక్షల వ్యయంతో సైడ్ డ్రైయిన్లు, సర్వీస్ రోడ్డు నిర్మాణపు పనులు చేపట్టిన్నట్లు స్థానిక కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి తెలిపారు. శు



క్రవారం సైడ్ డ్రైయిన్లు , సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మైలవరపు రత్నకుమారి మాట్లాడుతూ 44వ డివిజన్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు చెప్పారు. 44వ డివిజన్ తెలుగుదేశం నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధితో పాటు కొండ ప్రాంత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఏఈ జనార్ధన్, ఇమ్యూనిటీ సెక్రటరీలు అంబేద్కర్, నాగమల్లేశ్వరరావు, కాంట్రాక్టర్ నరసింహారావు, పాల్గొన్నారు.

ప్రభుత్వ సాయం అందజేత

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న తుపాను ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన సాయాన్ని అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. విజయవాడ రెవెన్యూ డివిజన్లోని 27 పునరావాస కేంద్రాలలో ఉన్న 348 కుటుంబాలకు జేసీ ఇలక్కియ, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య నిత్యావసరాలు, నగదు అందజేశారు. ఈ క్రమంలో జేసీ ఇలక్కియ విజయవాడ పశ్చిమ మండలం భవానీపురంలో నిత్యావసరాలు, నగదు అందజేశారు.

ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

విజయవాడ : నవజీవన్ బాల భవన్, డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పాయికాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ



విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. వైద్య శిబిరంలో బిపి, డయాబెటిస్, గుండెకు సంబంధించిన పరీక్షలు, జనరల్, ఆప్తమాలజి, ఆర్థో, డెంటల్‌కు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ బి దివ్య, డాక్టర్ పి ప్రణయ్, డాక్టర్ రాధికా, డాక్టర్ మాధురి పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఎస్ మర్రెడ్డి మాట్లాడుతూ.. నవజీవన్ బాల భవన్ పేద అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ ప్రోగ్రామ్ మేనేజర్ గోళ్ళముడి శేఖర్ బాబు, పాయకాపురం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ జె సంధ్య మాధురి, కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ, డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ మెడికల్ క్యాంపు ఆర్గనైజర్ స్వామి, నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్స్ దేవమణి, నజ్మా , జాకబ్ రాజు, పాల్గొన్నారు

రూ.31 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణం

- కార్పొరేటర్ బోయి సత్యబాబు



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : 50వ డివిజన్ కొండ ప్రాంత నివాసుతుల కోసం రూ.31 లక్షల వ్యయంతో రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగిందని కార్పొరేటర్ బోయి సత్య బాబు వెల్లడించారు. శుక్రవారం గొల్లపాలెం గట్టు జండా చెట్టు ఏరియా లంకె సావిత్రమ్మ వీధి నుండి పొనమాల సుబ్బారావు వీధి వరకు నిర్మించనున్న రక్షణ గోడ నిర్మాణం పనులను స్థానికులతో కలిసి సత్యబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిల్‌లో రక్షణ గోడ నిర్మాణానికి ఆమోదం జరిగిందని తెలిపారు. మొత్తం రూ.31 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ప్రారంభించిన్నట్లు చెప్పారు. రిటర్నింగ్ వాల్, సీసీ రోడ్డు, డ్రైయిన్ నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. నగరపాల సంస్థకు ప్రత్యేక నిధుల కింద రూ.100 కోట్ల కేటాయించి కొండ ప్రాంత వాసుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. డివిజన్ అభివృద్ధిలో భాగంగా గొల్లపాలెం గట్టు, మహంతిపురం ప్రాంతాల్లో సుమారు రూ.5 కోట్ల విలువైన అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. కమ్యూనిటహాల్, నూకాలమ్మ గుడి ఏరియాలో రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో విఎంసి ఏఈ జి మార్కు, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం రవిశంకర్, స్థానికులు జి నాగ, ఎల్ సావిత్రి, వరలక్ష్మి, నరసమ్మ, దుర్గ, శ్రీనివాసు, సుబ్రమణ్యం, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

శివాలయం ట్రస్ట్ బోర్డు నియామకం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారి దేవస్థానం (పెద్ద శివాలయం) ట్రస్ట్ బోర్డ్‌ను ప్రభుత్వం నియమించింది. ట్రస్టీలుగా జగ్గయ్యపేట అన్నపూర్ణ సేవా సమితి వ్యవస్థాపకుడు మహంకాళి జయప్రకాష్, గుండా మోహన్ బాబు, బసవోజు యశోద, పారేపల్లి గురుప్రసాద్, మల్లెల కనకరాజు, అనపర్తి పద్మావతి, పునుగుపాటి తిరుపతమ్మ, మేడూరి పద్మావతి, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా, దేవస్థానం ప్రధాన అర్చకులు పల్లెకూన కేశవ ప్రసాద్‌ను నియమిస్తూ కమిషనర్ రామచంద్ర మోహన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే పెద్ద శివాలయంలో కార్తీకమాస ఉత్సవాలను అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

మత్స్యకారులకు నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి- నందిగామ : తుఫాను ప్రభావంతో నందిగామ పట్టణం 17వ వార్డులో అకాల వర్షాలు, వరదల కారణంగా పునరావాస కేంద్రాలలో



తలదాచుకుంటున్న మత్స్యకార కుటుంబాలకు శుక్రవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, ఆర్డీవో బాలకృష్ణ, ఏసీపి తిలక్, స్థానిక అధికారులు 100 మంది వరద బాధితులకు నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేశారు. వరదల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే సౌమ్య తెలిపారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు : సర్పంచ్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మైనారిటీ మహిళపై దురుద్దేశపూర్వక ఆరోపణలు మానుకోవాలని సర్పంచ్ హస్మతూన్ తెలిపారు. మండలంలోని ముక్త్యాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ షేక్ హస్మతూన్, వార్డు సభ్యులు, పెద్దలు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హస్మతూన్ మాట్లాడుతూ.. ముక్త్యాల గ్రామంలో కొందరు వ్యక్తులు మహిళా సర్పంచ్ అని చూడకుండా పనికట్టుకుని వ్యక్తిగతంగా పలు ఆరోపణలను చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నుంచి వచ్చిన నిధులను గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న తమపై కొందరు ఓర్వలేక ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైన మైనార్టీ మహిళా సర్పంచ్‌గా ఉన్న తనపై, తన కుంటుంబ సభ్యులపై అసత్య ఆరోపణలు



చేయడం మానుకోవాలని, గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో 2వ వార్డు సభ్యులు పులుసు ప్రియాంకా, విద్యా కమిటీ ఛైర్మన్ మోకా సత్యనారాయణ, గ్రామ పెద్దలు దాది వెంకట నర్సయ్య, పెనుమత్సా వర్మా, మత్సా ప్రసాద్, మొగల్ నాగుల్ మీరా, కంటు గోపినాథ్, కందుకూరి శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళి

విజయవాడ : భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జాతీయ సమైక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు అధ్యక్షతన ఇందిరాగాంధి మున్సిపల్



స్టేడియం నుండి బందర్ రోడ్డు మీదుగా డి.అడ్రస్స్ మాల్ వరకు సమైక్యతా రన్ నిర్వహించారు. ఈ సంధర్భంగా సిపి మాట్లాడుతూ..... భారత దేశాన్ని ఒక్క తాటిపైకి తీసుకువచ్చిన మహనీయుడు సర్ధార్ వల్లబాయ్ పటేల్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు కెజివి సరిత, కె.తిరుమలేశ్వర రెడ్డి, ఎబిటిఎస్.ఉదయారాణి, ఎస్‌విడి.ప్రసద్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **తిరువూరు :** సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని పోలీసులు తిరువూరులో రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బైపాస్ రోడ్డు వినాయక దేవలయం సెంటర్ నుంచి మధిర రోడ్డు వరకు శ్రీవాహిని ఇంజనీ రింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. మైలవరం ఏసీపీ వరప్రసాద్, సిఐ గిరిబాబు, ఎస్ఐలు సత్య నారాయణ, కృష్ణారెడ్డి, పోలీసులు ర్యాలీలో పాల్గొనారు. **గంపలగూడెం:** మండలం పెనుగొలనులో శుక్రవారం శిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రథమ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాయిబాబా సేవా కమిటీ అధ్యక్షులు వూటుకూరు నారాయణరావు పాల్గొన్నారు. **మైలవరం :** లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వల్లభాయ్ పటేల్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి రమేష్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. పటేల్ విగ్రహానికి బిసి సంఘం నియోజకవర్గ నాయకులు తూమాటి కృష్ణమాచారి, పచ్చిపాల నాగేశ్వరావు యాదవ్, దేవరపల్లి శ్రీనివాసరావు, పోలంపల్లి రాధమ్మ, ఉల్లి రామకృష్ణ, తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు.

వాడివేడిగా కొండపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

- నిధుల వినియోగంపై అధికార, ప్రతిపక్ష పార్టీ నేతల మధ్య వాగ్వాదం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి పురపాలక సంఘ కార్యాలయం కౌన్సిల్ హల్‌లో శుక్రవారం సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిలర్లకు మున్సిపల్ అధికారులు 18



అంశాలతో కూడిన ఎజెండా కాపీలను అందజేశారు. ఈ ఎజెండాపై అధికార, ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యుల మధ్య వాడి వేడి చర్చ కొనసాగింది. దసరా ఉత్సవాల నిర్వహణ, వాటి ఖర్చులు, దాతల విరాళాలు, తదితర అంశాలను మున్సిపల్ పాలకవర్గం టేబుల్ అజెండాగా చర్చ నిర్వహించారు. 15 ఫైనాన్స్ నిధుల నుండి ఖర్చు చేసిన అంశాలపై చర్చ సాగింది. వార్డుల్లో పనుల విషయంలో పక్షపాతం చూపుతున్నారని, కౌన్సిల్‌లో ప్రతిపక్ష కౌన్సిలర్లు అధికార పక్షాన్ని నిలదీశారు. ఒకే వార్డుకు నిధులు కేటాయించడంపై వైసిపి నేత గుంజి శ్రీనివాసు అభ్యంతరం వ్యక్తం చేశారు. కొండపల్లి మున్సిపాలిటీలో అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుపుతారా? ప్రశ్నించారు. మున్సిపాలిటీలో ఎలాంటి అవినీతి జరగలేదని చైర్మన్ చిట్టిబాబు తెలిపారు. అవినీతి జరగలేదని వైస్ చైర్మన్ నివృత్తి చేసుకున్నారని తెలిపారు. తన డివిజన్ లో ఆక్రమణలు పెరిగాయని, వాటిని వెంటనే తొలగించాలని కౌన్సిలర్ ధరణికోట విజయలక్ష్మి కౌన్సిల్ దష్టికి తీసుకు వచ్చారు. వీధి కుక్కల సమస్య అధికంగా ఉందని, నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. వీధి కుక్కల గురించి ప్రత్యేక బిల్లు పొందుపరిచి వీధి కుక్కలకు వ్యాక్సిన్ వేయించి బయట వదిలేసే ప్రక్రియను త్వరలోనే ప్రారంభిస్తామని మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన అన్నారు. వీలైనంత త్వరగా శానిటేషన్ పారిశుద్ధ్య పనులను వీధిలైట్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని చైర్మన్ చిట్టిబాబు అన్నారు.



కెయు రెక్టార్‌కు ఎఫ్‌డబ్ల్యూఎ అవార్డు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వవిద్యా లయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు ప్రతిష్టాత్మక ఎఫ్‌డబ్ల్యూఏ (ఫెడరేషన్ ఫర్ వరల్డ్ అకడమిక్స్) అవార్డును అందుకున్నారు. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీ జనపథ్ లీ మెరిడియన్ లో జరిగిన టెక్నాలజీ, టీచింగ్ - లెర్నింగ్ లో ఛాలెంజెస్, ఆపర్చునిటీస్ కాన్ఫరెన్స్‌లో ఈ అవార్డ్ అందుకున్నారు. దేశం లోని ఏభై మంది ఉపకులపతులూ, డైరెక్టర్స్, ప్రిన్సిపల్స్ పాల్గొన్న కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి, పద్మవిభూషణ్ డా. మురళి మనోహర్ జోషి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. విద్యారంగం లో విశేష సేవలు అందించిన వారికి ఈ అవార్డ్ అందచేయడం ఆనవాయితీగా వస్తోంది. ఎఫ్ డబ్ల్యూ ఏ అధ్యక్షులు రిజ్వీ పాల్గొన్నారు.

6 నుంచి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన బాల బాలికలకు ఉపకరణాల కొరకు నవంబర్ 6 తేదీ నుండి 13 వ తేదీ వరకు వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్ కుముదిని సింగ్ ప్రకటనలో తెలిపారు. అధిక సంఖ్యలో ప్రత్యేక అవసరాలు గల 18 సంవత్సరాల లోపు వారు ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఆరు ప్రాంతాలలో ఈ క్యాంపు నిర్వహిస్తామని, హైదరాబాదు నుంచి డాక్టర్ల వచ్చి ఈ పిల్లలకు అసెస్మెంట్ చేస్తారని సహిత విద్యా సమన్వయకర్త ఏడుకొండలు తెలిపారు.

వరిచేలు పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మొంథా తుఫాను ప్రభావంతో మండలంలో 1502 హెక్టార్లు వరి పంట దెబ్బతిన్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి లోయ సునీల్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ గ్రామ సహాయకులతో ఆయన కవుతరం గ్రామాల్లో దెబ్బతిన్న వరి చేలను శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతానికి మండలంలో 9000 హెక్టార్లు వరి సాగు చేయగా 1502 హెక్టార్లు వరి పంట దెబ్బతిన్నట్లుగా ప్రాథమిక పంట నష్టం అంచనా వేశామన్నారు. రైతులు తమ పొలాల్లో నీటిని త్వరగా తీసివేయడం ద్వారా కొంతమేరకు నష్టాన్ని తగ్గించవచ్చని అదేవిధంగా ధాన్యం రంగు మారకుండా కాపాడుకో వచ్చని సూచించారు. పంట నష్టాన్ని గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేస్తే నష్టాన్ని పరిశీలించి నమోదు చేస్తారని తెలిపారు.

శ్మశానవాటిక ప్రహరీగోడ నిర్మాణానికి నిధులు మంజూరు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : మండలంలోని చనుపల్లివారిగూడెం గ్రామంలో ఎస్సీ శ్మశానవాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో శుక్రవారం రూ.10 లక్షల నిధులు కలెక్టర్ విడుదల చేశారు. ఈ నెల 23న కొండపావులూరులోని ఎన్ఐ.డి.ఎం. కార్యక్రమానికి హాజరై తిరుగుతున్న ఉపముఖ్యమంత్రికి మార్గమధ్యంలో చనుపల్లివారిగూడెం గ్రామస్తులు శ్మశానవాటికకు ప్రహరీ లేక ఆక్రమణలు, దహన సంస్కారాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు. పవన్ కళ్యాణ్ వెంటనే జిల్లా కలెక్టర్ను ప్రహరీ నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి నిధులు విడుదల చేశారు. అలాగే ముస్తాబాద జెడ్పీ హైస్కూల్ ప్రహరీ నిర్మాణం కోసం కూడా మరో రూ.10 లక్షలు విడుదల చేశారు.

దివిసీమకు పోటెత్తిన వరద



ప్రజాశక్తి-అవనిగడ్డ : మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో పలు జిల్లాలలో కురిసిన తీవ్ర వర్షాలకు కృష్ణానదికి మరోసారి వరద పోటు ఎత్తడంతో పాటు, ప్రకాశం బ్యారేజి నుండి ఆరు లక్షల క్యూసెక్కుల వరకు వరద నీటిని దిగువకు విడుదల చేయడంతో మరోసారి కృష్ణానది పరివాహక ప్రాంతంలోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. ఇప్పటికే అవనిగడ్డ మండలం పాత ఎడ్ల లంక గ్రామం వరద నీటి ముంపులో ఉండగా, పులిగడ్డ శివారు పల్లెపాలెం, రేగులంక గ్రామాలకు కాడ వరద నీరు ప్రవేశించే ప్రమాదం ఉంది, దీంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. అదేవిధంగా మెట్ట భూముల్లో ఇప్పటికే ఉద్యానవన పంటలన్నీ దెబ్బతి న్నాయి. ఈసారి వరదతో అరాకొర ఉన్న పంటలు కూడా దెబ్బతినే అవకాశం ఉంది. పులిగడ్డ అక్వేడ్ వద్ద 17 అడుగుల మేర వరద నీరు బ్రిడ్జికి సమాంతరంగా ప్రవహిస్తోంది. దీనితో అధికారులు అప్రమత్తంగా ఉంటూ నదీ గర్భంలోని ప్రజలను హెచ్చరిస్తున్నారు. అనేక దఫాలుగా వస్తున్న వరదలతో దివిసీమ నదీ పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు ఆందోళనలతో జీవిస్తున్నారు.

నష్టపోయిన రైతుల్ని ఆదుకుంటాం : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-ఉయ్యూరు : మొంథా తుపానుతో పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ఉయ్యూరు మండల పరిధిలో ముదునూరు, సాయిపురం, జబర్ల పూడి, చినఓగిరాల, కంకిపాడు మండలం కుందేరు గ్రామాల్లో శుక్రవారం పర్యటించి తుపానుకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులనుండి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వేలాది రూపాయలు ఖర్చుచేసి పంట చేతికొచ్చే తరుణంలో మొంథా తుపాను తీవ్ర నష్టం కలగజేయడంతో రైతులు ఆం దోళనలో ఉన్నారని, పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ముదునూరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పాలడు గు సత్యనారాయణ, మాజీ సర్పంచ్లు శ్రీనివాసరావు, శేఖర్, సాయిపురం, జబర్లపూడి లో సర్పంచ్లు బాషా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



వరిపొలాలు పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ బోడే ప్రసాద్

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : భారత తొలి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, భారత తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, గన్నవరం శాఖ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ముక్కామల సురేంద్ర బాబుకు నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలియజేశారు. సమాజ సేవలో భాగంగా, మూగ చెవిటి తనంతో బాధపడుతున్న ఉప్పల వెంకట సాంబశివరావుకు శ్రవణ సహాయక సాధనం (హియరింగ్ ఎయిడ్) కొనుగోలు చేయడానికి ఐదు వేల రూపాయల చెక్కు సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు వీసం ప్రసాదరావు, మానవతా సంస్థ చైర్మన్ మడుపల్లి బాలకష్ణమూర్తి, కన్వీనర్ కర్రా వరప్ర సాద్, గౌరవ సలహాదారు గన్నే వెంకట్రావు, ఉపాధ్యక్షులు పువ్వల ఆదినారాయణ, డైరెక్టర్ (విద్య) సయ్యద్ లాల్ పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వెంట్రప్రగడ



ప్రజాశక్తి-ఉయ్యూరు : ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉయ్యూరుకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు వెంట్ర ప్రగడ వీరాం జనేయులు నియమి తుల య్యారు. ఆర్యవైశ్య మ హాసభ, సంఘం లో పలు పదవులు అలంకరించిన ఆంజనేయులును ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు నియామక పత్రం అందజేశారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కుల, మత, వర్గ, లింగ బేధాలు లేకుండా ప్రజలందరూ ఐకమత్యంతో మెలు గుతూ, జాతీయ సమైక్యతలో భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, అన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. తొలుత రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీజండా ఊపి ప్రారంభించారు. జిల్లా కోర్టు సెంటర్ నుండి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు జరిగిన ఈ ర్యాలీలో అడిషనల్ ఎస్పి అడ్మిన్ వివి నాయుడు , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ సత్యనారాయణ, పోలీస్ అధికారులు, సిబ్బంది, ఉత్సాహంగా పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె రాంజీ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ విజయ కుమారి, ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. పి. గోపి, కె. కవిత, ఆర్. దుర్గాప్రసాద్, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు (బాపులపాడు) :** కృష్ణా మిల్క్ యూనియన్ ప్రాజెక్ట్ కామధేను ప్లాంట్, వీరవల్లి ఆవరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు, అధికారులు, సిబ్బంది జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు.



బందరులో ర్యాలీ ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పి



వల్లభాయ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

మచిలీపట్నం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్‌గా వంపుగడల ప్రమాణస్వీకారం



ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్‌గా వంపుగడల చౌదరి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. పది రోజుల క్రితం అర్బన్ బ్యాంక్ చైర్మన్ ప్రమాణ స్వీకారం జరిగినప్పుడు వైస్ చైర్మన్ పదవి జనసేన పార్టీకి కేటాయించకపోవడం వివాదానికి దారి తీసింది. ఆ సమయంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ స్థానికంగా లేకపోవడంతో వివాదాస్పద పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. అనంతరం జరిగిన పరిణామాలలో జనసేన పార్టీ ఇంచార్జ్ చైర్మన్ బండి రామకృష్ణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఇమడబత్తుల దిలీప్ ఇంటికి స్వయంగా వెళ్లి అభినందించడంతోపాటు వివాదం పరిష్కారానికి కృషి చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అర్బన్ బ్యాంక్ ముఖ్య కార్యదర్శి రాజ్ కుమార్ జనసేనకు చెందిన చౌదరి చే పదవీ ప్రమాణం చేయించారు. ఆనంతరం చౌదరిని పాలకవర్గ సభ్యులు, కూటమి నాయకులు శ్రేయోభిలాషులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్ జనసేన పార్టీ నాయకులు, డివిజన్ ఇన్చార్జులు గంపలభవాని, మహమ్మద్ భాషి,కొండ మేస్త్రి,ఉడుములబుజ్జి, పినిశెట్టి వేణు, మణిబాబు, మోకా రవి,యేసు,త్రిపురారి తరుణ్,లంకే శ్రీనివాస్, వడ్డీ చిరంజీవి,శాయన శివయ్య,రాంజ్యోతి,కోటి,కె ప్రసాద్, వీరబాబు, సాయికష్ణ, గంపలకష్ణ, పవన్, కొక్కు లక్ష్మణ్, పద్వి పాల్గొన్నారు.

అండర్-17 బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్న వరం) : ప్రతిభగల క్రీడాకా రులను ప్రోత్సహిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మూడుశాతం స్పోర్ట్స్ కోటాను అమలు చేస్తు న్నట్లు గుడివాడ డివిజన్ ఉప విద్యా శాఖాధికారి కొండా రవికుమార్ తెలిపారు. గుడివాడ డివిజన్ అండర్-17 బాల బాలికల షటిల్ బ్యాడ్మింటన్ ఎంపికలు గన్నవరంలోని కెవిఆర్ ఇండో ర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కొండా రవికుమార్ ప్రారంభించారు. మండల విద్యా శాఖాధికారి కమల కృష్ణ, జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి జి. రాంబాబు, కెవిఆర్ కిషోర్, గన్నవరం నియోజకవర్గ క్రీడా సమన్వయకర్త ధని యాల నాగరాజు, రిటైర్డ్ ఎయిర్పోర్ట్ అధికారి సుబ్బారావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు యనమలకుదురు హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-కంకిపాడు : 68వ స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు యనమలకుదురు బాల బాలికలు ఎంపిక య్యారని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శిరీష తెలిపారు. పటమట కేబీసీ జడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌లో నిర్వహించిన సెలక్షన్లలో అండర్ 17 బాలుర కేటగిరీలో ఏం సూర్య కుమార్, బాలికలు కేటగిరి లో పుష్పలత, ముతేహర్ బేగంలు తెనాలిలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. అలాగే చిత్తూరులో జరిగిన సెలక్షన్స్‌లో అండర్ 14 బాలుర కేటగిరీలో వి తరుణ్ కుమార్, ఎల్ దాస్ బాబు, వి హర్షవర్ధన్, ఎస్ రోహిత్, అలాగే బాలికల విభాగంలో బి గోపిక, కనకమహాలక్ష్మి,దివ్య తేజ,సిరిలు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించి స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ఏ రాజశేఖర్ ను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.



'డ్రగ్స్ వద్దు బ్రో' పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-కంచికచర్ల : సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని, విద్యార్థులు గంజాయి, తదితర మత్తు పదార్థాల బారిన పడితే భవిష్యత్ అంధకారమవుతుందని నందిగామ ఎసిపి ఎబిజి తిలక్ తెలిపారు. ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో కంచికచర్ల మిక్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో యాంటీ డ్రగ్‌పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్రీయ ఏకతా దివస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్లో విద్యార్థులతో మానవహారం, ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి ఎసిపి తిలక్ మాట్లాడుతూ.. డ్రగ్స్‌తో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈ సందర్భంగా 'డ్రగ్స్ వద్దు బ్రో' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ గ్రామీణ సిఐ డి.చవాన్, ఈగల్ టీమ్ సిఐ ఎం.రవీంద్ర, ఎస్సైలు పి.విశ్వనాథ్, అనిల్, అభిమన్యు, రామాంజనేయులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వంశీ కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే



ప్రజాశక్తి-వత్సవాయి : మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తెలిపారు. పెనుగంచిప్రోలు గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలు, రహదారులను ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, తహశీల్దార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొనాయిపాలెంలో బియ్యం పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మునిసిపల్ రమణ కాలనీ 17 వార్డులోని కోనాయి పాలెంలో ఇళ్లు నీట మునిగి నిరాశ్రయులైన 25 కుటుంబాలకు డోలాస్ ఫ్యామిలీ ట్రస్ట్ చైర్మన్ పగిడిపల్లి దేవసహాయం ఆధ్వ ర్యంలో శుక్రవారం బియ్యం పంపిణీ చేశారు. గత నాలుగు రోజులుగా పల్లపు ప్రాంతలలో నిరాశ్రయులైన వారికి బియ్యం పంపిణీ చేస్తున్నారు. కంచికచర్ల, మాగల్లు, నందిగామ తదితర ప్రాంతాల్లో బియ్యం పంపిణీ ప్రారంభించామని, అవసరమైన వారు తమను సంప్రదించాలని ట్రస్ట్ చైర్మన్ పగిడిపల్లి దేవ సహాయం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనయపాలెం సొసైటీ ప్రెసిడెంట్ వాసిరెడ్డి ప్రసాద్, ట్రస్ట్ అడ్మినిస్ట్రేటివ్ పి.రత్న వినోద్, వర కుమార్, మున్నా పాల్గొన్నారు.

చింతలపాడులో ఆర్‌డిఒ పర్యటన



ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం చింతలపాడులో రెవెన్యూ డివిజనల్ అధికారిణి కె.మాధురి శుక్రవారం పర్యటించారు. మొంతా తుఫాన్ కారణంగా నష్ట పోయిన వరి పంట నష్టాన్ని అంచనాపై ఆయా రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. మండలంలోని పంటల నష్టాన్ని వెంటనే నమోదు చేసి ఉన్నతాధికారులకు సమర్పిచాలని తహశీల్దార్ నాగమణిని, మండల వ్యవసాయాధికారి. పద్మలను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడేతై ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకోవాలని రైతులకు వివరించారు.

పత్తి రైతు దిగాలు

- రైతుల ఆశలపై నీళ్లు చల్లిన మొంథా



ప్రజాశక్తి-వత్సవాయి : మొంథా తుపాను పత్తి రైతులను నిలువునా ముంచింది. తుపాను వల్ల కురిసిన వర్షానికి పత్తి తడిసి నేలపై రాలుతోంది. పత్తి తీతకు ఏర్పాట్లు చేసుకున్న రైతులకు తడిసిన పత్తిని చూసి కన్నీళ్ళు పెట్టుకుంటున్నారు. అసలే ఈ ఏడాది వరుస వర్షాలతో దిగుబడులు తగ్గిపోయి పత్తి రైతులు తీవ్రంగా నష్టపోగా.. తాజాగా మొంథా తుపాను రైతులను నిండా ముంచింది. దీంతో పత్తి రైతులు తీవ్ర నష్టాలపాలయ్యారు. ఈ పరిస్థితిల్లో ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని పత్తి రైతులు వేడుకుంటున్నారు.

జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో ఆయా గ్రామాల్లో రైతులు పత్తి పంటను సాగు చేశారు. ఈ సంవత్సరం మిర్చి పంటను వదిలేసి పత్తి పంటపై చిన్న సన్నకారు రైతులు ఎక్కువ మొగ్గు చూపారు. సకాలంలో విత్తనాలు నాటినా ఈ ఏడాది వరుస వర్షాలతో పత్తి పంట దెబ్బతింది. దసరా నాటికి తొలిసారి పత్తి తీయాల్సి ఉండగా ముసురుకు ముందుగా వచ్చిన కాయలు కుళ్ళిపోవడంతో తొలితీత పంటకు నష్టం వాటిల్లింది. కొన్ని రోజుల క్రితం కూలీలతో పత్తితీతకు రైతులు అన్నీ సిద్ధం చేస్తుండగానే మొంథా తుపాను రైతులను నిండా ముంచేసింది. ఎకరాకు 8 నుండి 10 కింటాళ్ల వరకు పంట దిగుబడి వస్తుందని ఆశించిన రైతులకు ప్రస్తుతం 3 నుండి 3 కింటాళ్ల పత్తి కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఎకరాకు రూ.30 వేల నుండి రూ.40 వేల వరకు పంట దిగుబడి కోసం పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని, తుపాను నిండా ముంచిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం క్వింటా పత్తి రూ.8110 మద్దతు ధర ప్రకటించింది. ప్రయివేటు వ్యాపారులు మాత్రం రూ.4 వేలకు కొనుగోలు చేస్తున్నారు. ఇక వర్షానికి తడిసిన పత్తికి మార్కెట్లో రూ.3 వేలకు కూడా కొనుగోలు చేయడానికి ప్రయివేటు వ్యాపారులు ఇష్ట పడడంలేదు. ప్రభుత్వం స్పందించి తడిసిన పత్తికి గిట్టుబాటు ధర కల్పించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి జగ్గయ్యపేట: కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 2025-26 పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య శుక్రవారం మండలంలోని తిరుమలగిరి గ్రామంలోని సాంబశివ టిఎంసి యూనిట్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీటీఎంఓ రాజబాబు, సెక్రటరీ భాస్కర్ , ఎడి భవానీ పాల్గొన్నారు.

4న చెకుముకి సైన్సు సంబరాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలను పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండలంలోని 15 ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలలోని 8, 9, 10 తరగతుల విద్యార్థులకు పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలు అక్టోబర్ 18న నిర్వహించబడ్డాయి. ఈ పరీక్షల్లో 1800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచిని పెంచడానికి తోడ్పడే విధంగా చెకుముకి సైన్స్ సంబరాలు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని జనవిజ్ఞాన వేదిక కొండపల్లి శాఖ సభ్యులు శుక్రవారం తెలిపారు. మండల స్థాయిలో పాల్గొనే విద్యార్థులు పూర్తి వివరాల కోసం ఫోన్ నెంబర్ 9000 427606 నెంబర్‌ను సంప్రదించవలసిందిగా తెలిపారు.

ఐదో వార్డు కౌన్సిల్ సస్పెన్షన్



ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణ పురపాలక సంఘం ఐదో వార్డు వైసిపి కౌన్సిలర్ వట్టెం మనోహర్‌ను మూడు నెలల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శుక్రవారం కౌన్సిల్లో తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఐదో వార్డ్ కౌన్సిలర్ మనోహర్ మాట్లాడిన విషయంపై కౌన్సిలర్లు, ఛైర్మన్ మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. కౌన్సిలర్ మనోహర్ తన మాటలు వెనక్కి తీసుకోనందున ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు ఛైర్మన్ రాఘవేంద్ర ప్రకటించారు.

అవినీతిపై ప్రశ్నిస్తే సస్పెండ్: మనోహర్

జగ్గయ్యపేట పురపాలక సంఘం సాధారణ సమావేశంలో ఎజెండాలోని 2, 51, 52, 54, 55 అంశాలకు సంబంధించి అవినీతి బిల్లులు పెట్టినందుకు అధికారులను, ఛైర్మన్‌ను నిలదీసి ప్రశ్నించినందుకే తనను సస్పెండ్ చేసినట్లు మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-గంపలగూడెం: గంపలగూడెం టౌన్ ఫెడరకు సంబంధించి, నవంబర్ ఒకటో 1వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని గంపలగూడెం ఎఇ సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు. తుపాను నేపథ్యంలో దెబ్బతిన్న విద్యుత్ లైన్లను పునరుద్ధరిస్తున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మొంథా తుపాను కారణంగా కలుషమైన మంచినీటి ట్యాంకులను శుద్ధి చేసే కార్యక్రమం రెడ్డిగూడెం గ్రామ పంచాయతీలో శుక్రవారం చేపట్టారు. రెడ్డిగూడెం గ్రామ ప్రజలకు పంచాయతీ వారు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేసే మంచినీటిని సురక్షితంగా అందించేందుకు గత రెండు రోజులుగా సూపర్ క్లోరినేషన్, ట్యాంక్‌లను క్లీనింగ్ చేయడం జరిగినదని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ రామారావు తెలిపారు.



ఉద్యోగికి సత్కారం

ప్రజాశక్తి-గంపలగూడెం: స్థానిక పంచాయతీ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్‌గా సేవలందించిన తల్లపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోట పుల్లమ్మ-వెంకటేశ్వరరావు దంపతులు వెంకటేశ్వర రెడ్డిని సత్కరించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొల్లా నాగరాజు, అధికార పార్టీ నాయకులు కాజా రవికుమార్, ఎంపీడీవో టి.సరస్వతి, మండల పరిషత్ పరిపాలన అధికారి విష్ణువర్ధన్, తదితరులు సత్కరించిన వారిలో ఉన్నారు.



నిత్యావసర సరుకులు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మొంథా తుఫాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అండగా నిలిచారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో తుపాను కారణంగా రెండు రోజులుగా పనుల్లే కష్టాలు పడుతున్న పేదలకు, బాధితులకు కూటమి ప్రభుత్వం తరపున అందించిన నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే రాజగోపాల్ స్వయంగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కట్ట వెంకట నరసింహారావు, ధూళిపాళ్ల లక్ష్మణరావు, యానాల గోపీచంద్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

తుపాను ప్రభావిత ప్రాంతాల పరిశీలన

మొంథా తుఫాను ప్రభావంతో మండలంలోని అనుమంచిపల్లి, బలుసుపాడు గ్రామాల రైతులకు చెందిన వరి, ప్రత్తి, మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ పంట నష్టాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నుండి తగిన నష్టపరిహారం మంజూరు చేయించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యానాల గోపీచంద్, కానూరి కిషోర్ మరియు రైతు నాయకులు, రైతులు పాల్గొన్నారు.



ప్రమాదకరంగా ఆర్‌అండ్‌బి రహదారి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : విజయవాడ - విస్సన్నపేట ఆర్‌అండ్‌బి రహదారి ప్రమాదకరంగా మారింది. బూరుగగూడెం, రెడ్డిగూడెం, కొత్త రెడ్డిగూడెం, మద్దులపర్వ ప్రాంతాల్లో రోడ్డుకు గుంతలు పడడంతో ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీంతో దారిలో ప్రయాణం చేయాలంటేనే వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. మద్దులపర్వ - శీతారాంపురం మధ్య ఆర్‌అండ్‌బి రోడ్డుపై ఉన్న పెద్ద గొయ్యిలో తుపాను కారణంగా కురిసిన వర్షానికి గుంతల్లోకి వర్షపు నీరు చేరడంతో దారి అర్థం కాక వాహన దారులు గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-వత్సవాయి : జగ్గయ్యపేట పట్టణానికి చెందిన తంగేళ్ల శ్రీనివాసరాజు, పూర్ణ కుమారి దంపతులు వారి కుమారుడు గోపాలకృష్ణ రాజు పేరుతో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదాన పథకానికి రూ.10116 విరాళంగా ఆలయ సూపరింటెండెంట్ లక్ష్మణ్‌కు శుక్రవారం అందజేశారు. వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు అమ్మవారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ప్రచారం కోసమే పవన్‌కళ్యాణ్‌ను రప్పించారా..? : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఉన్న ప్రాంతాలకు తీసుకు వెళ్లకుండా, కేవలం కోడూరు ఎంట్రన్స్‌లో ఉన్న పొలాలను మాత్రమే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు చూపించడం ప్రచారం కోసమా? రైతుల సమస్యల పరిష్కారం కోసమా? ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ చెప్పాలని అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రశ్నించారు. శుక్రవారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రమేష్‌బాబు మాట్లాడారు. 20 నుండి 25 సంవత్సరాలు అధికారంలో ఉండి మంత్రిగా, ఉపసభాపతిగా పనిచేసిన బుద్ధ ప్రసాద్ తుఫాను కారణంగా నిజంగా దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి ఉప ముఖ్యమంత్రిని ఆయా ప్రాంతాల్లో చూపించకపోవడం ఎమ్మెల్యే వైఫల్యం అన్నారు. దివిసీమలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళవలసి ఉందన్నారు. అవుట్ పాల్ స్లూయిజ్ కారణంగా రైతాంగం నష్టపోతుందంటూ చెబుతున్న ఆయన సమస్య ఉన్న అవుట్ ఫాల్స్ స్లూయిజ్ వద్దకు ఎందుకు తీసుకు వెళ్ళలేదని నిలదీశారు. తాను అధికారంలో లేని సమయంలో నాటి ప్రజారాజ్యం అధినేత చిరంజీవిని తీసుకువెళ్లి సమస్యను వివరించా మని, గత ప్రభుత్వం కాలంలో కూడా జగన్మోహన్ రెడ్డి దష్టిలో పెట్టి అన్ని రకాల అనుమతులు తీసుకొని ఫైనాన్స్ కు పంపించడం కూడా జరిగిందని, అయితే దానిని కొనసాగించక పోవడానికి కారణమేమిటో చెప్పాలన్నారు. అదేవిధంగా ఎదురు మండి బ్రిడ్జి రూ 109 కోట్ల రూపాయలతో నా వార్డు నిధుల నుండి శాంక్షన్ అయ్యి గత ప్రభుత్వ కాలంలోనే టెండర్లు కూడా పిలవడం జరిగిందని దాని నిర్మాణం గురించి పర్యటనలో ఉపముఖ్యమంత్రిని



మాట్లాడుతున్న సింహాద్రి రమేష్‌బాబు

మీడియా ప్రతినిధులు అడిగిన సమాధానమివ్వకుండా దాటవేసేలాగా ఎమ్మెల్యే ప్రవర్తించారని వీటి వెనక ఉన్న వాస్తవాలను ప్రజలు గ్రహించాలని రమేష్ బాబు కోరారు. ఈ సమావేశంలో అవనిగడ్డ జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, (లచ్చి) వైసిపి జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, అవనిగడ్డ వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కూటమి ప్రభుత్వం ఎటువంటి మెలికలు పెట్టకుండా కొనుగోలు చేయాలని ఏపీ రైతు రైతు సంఘం కష్ణా జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు కె.శివ నాగేంద్రరావు, గౌరిశెట్టి నాగేశ్వరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టివి లక్ష్మణస్వామి, కార్యదర్శి పంచకర్ల రంగారావులు డిమాండ్ చేశారు. తుపానుకు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ప్రకటిస్తున్న కూటమి నేతలు మరో వైపు ధాన్యం సేకరణకు, తుపానుకు దెబ్బతిన్న వరి ఇచ్చే పరిహారానికి మెలిక పెడుతున్నారని ఇది బాధిత రైతులకు సంకటంగా మారిందని అన్నారు. పరిహారం చెల్లించిన భూముల్లో పండిన ధాన్యాన్ని సేకరించబోమని, రెండిట్లో ఏదో ఒకదాన్ని మాత్రమే రైతులు ఎంచుకోవాలని అధికారులు చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాబట్టి ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో ఎటువంటి నిబంధనలు పెట్టకుండా రైతులు వద్ద ఉన్న ధాన్యాన్ని మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పండరీ పురం తర్వాత దక్షిణ భారత దేశంలోనే మచిలీపట్నంకు ఎంతో ప్రాముఖ్యత ఉందని రాష్ట్ర గనులు భూగర్భవ నరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని చిలకలపూడిలో స్వయం భువుగా వెలసిన శ్రీ పాండురంగ స్వామి వారికి రాష్ట్ర మంత్రి సతీసమేతంగా పట్టు వస్త్రాలను సమర్పించి బ్రహ్మోత్సవాలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వచ్చే నవంబర్ 5వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతా యన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకష్ణ, సిటీ బ్యాంకు చైర్మన్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్ పర్యటనపై రైతుల నిరాశ

ప్రజాశక్తి-కోడూరు : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ ప్రాంతం వస్తే సమస్యలు విని బాగుచేస్తారని ఎంతో ఆశగా ఎదురుచూసిన బాధితులకు నిరాశ ఎదురైంది. తమ సమస్యలు పరిష్కరించి ఆదుకుంటారని ఎంతో ఆశతో ఎదురుచూశామని, కేవలం ఒకే ఒక్క రైతు పొలం చూసి వెళ్లిపోవడంపట్ల కోడూరు మండల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అధికారులు, ప్రజా ప్రతిని ధులు రోడ్డు పక్కన ఉన్న వరి పొలాలను చూపించి కేవలం ఒకే రైతు కుటుంబం తో మాట్లాడిస్తే మండల సమస్య అంతా తెలుస్తుందా..? అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ని కనీసం మండల కేంద్రమైన కోడూరు కూడా రాకుండా చేశారని, కోడూరు మండలానికి చెందిన వేలాది ఎకరాలు సముద్ర తీరాన ఉంటే కనీసం వాటి గురించి మాట్లాడలేదని, ప్రతి సంవత్సరం ముంపునకు గురవుతున్న వరి పొలాలు గురించి పట్టించుకోలేదని వాపోతున్నారు. శిథిలావస్థలో ఉన్న పాలకాయ తిప్ప అవుట్ ఫాల్స్ స్ల్యూయిల్స్ గురించి పవన్ కళ్యాణ్ దష్టికి తీసుకు వెళ్లిన వారు కూడా ఎవరూ లేరని, ఇలాంటి కార్యక్రమాలు పెట్టి రైతులు ఆదుకుం టున్నామని ప్రచారం చేసుకుంటున్నారే తప్ప సమస్యలు పరిష్కరించడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సిసి రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో జిల్లా పరిషత్ నిధులతో శుక్రవారం సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ యక్కల మాధవి, ఎంపీటీసీ సభ్యులు పేరిశెట్టి తేజవతి ప్రారం భించారు. కప్పలదొడ్డి గ్రామానికి 3000 మీటర్ల దాకా సిసి రోడ్లు నిర్మాణం చేయవలసి ఉండటం గురించి జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారికకి విన్నవించిన వెంటనే ప్రత్యేక చొరవ తో గూడూరు జడ్పిటిసి మెంబెర్ వేముల రంగ సురేష్ ఆధ్వర్యంలో గ్రామానికి 35 లక్షలు నిధులు కేటాయించడం అభినందనీయమని సర్పంచ్ అన్నారు.

శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలి : యలమంచిలి

ప్రజాశక్తి-కంకిపాడు : హిందూ సంస్కృతి సంప్రదా యాల ప్రకారం మరణించిన ఆత్మీయుల పార్థీవ దేహాలకు నిర్వహించే దహన సంస్కారాలు అత్యంత కీలకమని ఎన్టీఆర్ సేవారత్న అవార్డు గ్రహీత, కంకిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ స్వామి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కంకిపాడు గ్రామంలోని హిందూ శ్మశాన వాటిక ఆవరణ అంతటా పిచ్చి మొక్కలు పెరిగిపోయి, అపరిశుభ్రత తాండవిస్తుండటం, పార్థీవ దేహాలను దహనం చేసే చోట గొయ్యి ఏర్పడి ఉండటం పట్ల విచారం వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులు శ్మశాన వాటికలో క్లీన్ అండ్ గ్రీన్ డ్రైవ్ చేపట్టి శుభ్రం చేయడంతో పాటు, దహనం చేసే ఆవరణలోని గొయ్యిని పూడ్చి అభివృద్ధి చేయాలన్నారు.

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : టిడిపి మండలాధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో జరిగాయి. గరికపర్రు కళ్యాణ మండ పంలో మండలంలోని టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శివరాం ప్రసాద్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అన్ని గ్రామాలలో టిడిపి శ్రేణులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి గూడూరు : ఎల్.ఎన్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లింగనాగేశ్వరరావు సహాయ సహకారాలతో గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో నిరుపేదలకు 100 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్, ముదినేని వెంకటేశ్వరరావు, ముంగర వీరబాబు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ సభ

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 17వ సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం ప్రాజెక్ట్ డైరెక్టర్ దోమ ఎన్ శివప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని 27 గ్రామ పంచాయతీలలో జరిగిన పనుల పరిశీలన నివేదికలు సమర్పించారు. ఈ సమావేశంలో మండలం లో 2024-25 సంవత్సరానికి గాను మొత్తం 1342 పనులు చేపట్టినట్లుగా నిర్ధారించారు. ఈ పనుల మొత్తం అంచనా విలువ 13.34 కోట్ల రూపాయలు చూపారు. సామాజిక తనిఖీ బందం, ఫీల్డ్ అసిస్టెంట్ల నుండి 9,79,359 రూపాయలను రికవరీ చేసి, ఆ రికవరీ సొమ్మును వేతన దారులకు తిరిగి చెల్లించినట్లు వివరించారు. అయితే, పలు గ్రామాలలో పనుల అమలు చేయడంలో లోపాలు నిర్ధారణ జరిగిన నేపథ్యంలో, సంబంధిత సిబ్బంది నుండి 1,67,000 రూపాయల జరిమానా విధించామని సమావేశంలో వెల్లడించారు. పనులలో తీవ్రమైన లోపాలు కన్పించిన కారణంగా, ఎలుకపాడు సీనియర్ మేట్ అజ్మీర గోపిని అధికారిక విధుల నుండి తొలగించినట్లు శివప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వడ్లమూడి సరోజినీ, అంబుడ్స్ మెన్ కె శ్రీనివాసరావు, ఎంపిడిఓ ఇ సత్యకుమార్, ఎస్ ఆర్ పి తులసీ నాయక్, సిడి డిఎల్ఆర్ సి పి రామ్మోహన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.



త్వరలో అవుట్‌పాల్స్ నిర్మాణం

ప్రజాశక్తి-కోడూరు : ముంథా తు పాన్ విపత్తును అధికారులు సహకారంతో ముందస్తు ఆలోచనతో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, సహాయ సహకారాలు అందించిన అధికారులకు కూటమి నాయకులకు కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్య కతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నేతలతో కలిపి పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కోడూరు ప్రాంతానికి వచ్చి తుఫాను ప్రభావిత వరి పొలాలను పరిశీలించటం సంతోష కరమన్నారు. నాబార్డ్ నుంచి నిధులు మంజూరు కాగానే అవుట్ పాల్స్ నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలి : యలవర్తి

ప్రజాశక్తి - గుడివాడ : పోటీలలో పాల్గొనే ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలని ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. ఎన్టీఆర్ స్టేడియం క్రీడా ప్రణాళికలో భాగంగా శుక్రవారం ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో నందమూరి తారక రామారావు మెమోరియల్ కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల ఓపెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యలవర్తి మాట్లాడుతూ ఈ పోటీల్లో ప్రతి ఒక్కరూ కూడా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం జాయింట్ సెక్రటరీ కిలారపు రంగప్రసాద్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వల్లభనేని లక్ష్మీవర ప్రసాద్, జీవిత సభ్యులు బొగ్గరపు తిరుపతయ్య, పిన్నమనేని వెంకట రామయ్య, ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి వెంకటరావు పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వం అండ : టిడిపి



ప్రజాశక్తి-పమిడిముక్కల : మొంథా తుఫానులో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పమిడిముక్కల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలం లోని కూడేరులో ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ముందుచూపుతో రెవెన్యూ, ఆరోగ్య, పోలీస్ సిబ్బందిని వినియోగించి తుపానులో నష్టం రాకుండా చర్యలు తీసుకున్నారని అన్నారు. పామర్రు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి భోజన సదుపాయాలు కల్పించారనానరు. టిడిపి ప్రభుత్వం పెన్షన్లు, తల్లికి వందనం, ఉచిత బస్సులాంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అండగా ఉంటోందన్నారు.

వెనిగండ్లపై ఆరోపణలకు ఖండన



ప్రజాశక్తి - గుడివాడ : వ్యక్తిగత దురుద్దేశంతో సామాజిక వేత్తలమని చెప్పుకుంటూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీద చేస్తున్న ఆరోపణలను కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం స్థానిక ధనియాల పేటలోని ఆయన వ్యక్తిగత కార్యాలయంలో విలేకరలతో మాట్లాడుతూ సామాజిక వ్యక్తుల ముసుగులో రాజకీయ మాటలు మాట్లాడడం శ్రేయస్కరం కాదనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్థానికంగా తుఫాను సమయంలో లేనప్పటికీ గుడివాడ నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఎమ్మెల్యే రాము లేరనే ఫీలింగ్ లేకుండా కూటమి నాయకులను అధికారులను సమన్వయం చేసి ప్రజలకు ఏ రకమైన ఇబ్బందులు లేకుండా చూశారన్నారు.

వైభవంగా శిఖర ప్రతిష్టా మహోత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి దేవస్థానానికి శిఖర ప్రతిష్టా మహోత్సవాలను రెండవ రోజు శుక్రవారం ఆలయ అభివద్ధి కమిటీ నిర్వాహకులు వైభవోపేతంగా నిర్వహించారు. స్వామివారికి, శిఖర యంత్రములతో హోమం, పంచగవ్య క్షీర అధివాసములు, జలాధివాసము, హోమాలు, నవగ్రహ ఆరాధనను వేద మంత్రోచ్ఛరణ నడుమ చేపట్టారు. గ్రామోత్సవం, హోమాలు, కుంభ పూజ, మహా శాంతి హోమం, శిఖర యంత్రములకు ధాన్యాధివాసం, పంచ తల్పాధివాసం, శయనాధివాసం, నీరాజనాలు నిర్వహించారు. స్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొసరాజు బాపయ్యచౌదరి, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా తదితరులు పాల్గొన్నారు.

ఇవిఎం గోడౌన్ తనిఖీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్‌ను నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తనిఖీ చేశారు. తొలుత గోడౌన్ సీళ్లను పరిశీలించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.అ నంతరం సంబంధిత రికార్డులు పరిశీలించి రికార్డ్‌లో సంతకం చేశారు.

సాఫ్ట్ టెన్నిస్ జట్లు ఎంపిక



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో నవంబర్ 1 నుండి 6వ తేదీ వరకు జరుగనున్న 22వ జాతీయస్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌కు ఆంధ్రప్రదేశ్ జట్లు పయనమైనట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. ఆరు రోజులపాటు జరిగే ఈ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ పురుషుల, మహిళల జట్లు ప్రాతినిత్యం వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులకు అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. పురుషుల విభాగంలో ఎస్.ఆరోన్ రోనల్ డిన్ హెూ, భాను ప్రకాష్ (అనంతపురం), ఎస్.విహిత్ (కృష్ణా జిల్లా), ఎమ్.రేవంత్, బి.మురళీ నాగవెంకట కార్తీక్, పివి.చిన్వాస్, ఎస్.ఈశ్వర హితేష్ (ఎన్టీఆర్ జిల్లా), కె.వంశీ (శ్రీకాకుళం), మహిళల విభాగంలో ఎ.శ్రీ వైశాలి, పి.జాహ్నవి (ఎన్టీఆర్ జిల్లా), పి.లావణ్య, ఎమ్.భావన, ఎన్.అనూష, వి.కృష్ణా కీర్తన (కృష్ణా జిల్లా), ఎమ్.మోక్ష, ఎస్.గ్రీహిత (కడప) ఎంపికయ్యారు.

షటిల్ టోర్నీకి విద్యార్థినుల ఎంపిక



ప్రజాశక్తి-గంపలగూడెం: ఉమ్మడి కృష్ణాజిల్లా అండర్-17 విభాగంలో డివిజన్ స్థాయి షటిల్ టోర్నీలో పాల్గొనేందుకు గంపలగూడెం మండలం ఊటుకూరు సిద్ధార్థ విద్యాలయానికి చెందిన 8, 9 తరగతుల విద్యార్థి నులు ఎస్.కె సమీర్ మాలిక్, ఎం ఉషశ్రీ ఎంపికైనట్లు ఆ పాఠశాల డైరెక్టర్ చెరుకూరి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. టోర్నీలో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినులను అభినందించారు. పిఈటి బి.చందు, పాఠశాల సిబ్బంది విద్యార్థినులను అభినందించారు.

జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు నాగదుర్గ



ప్రజాశక్తి - తిరువూరు : జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు తిరువూరు పట్టణానికి చెందిన వరి సువర్ణ నాగ దుర్గ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినికి ఎస్ఐ సత్యనారాయణ, ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ గౌరవ అధ్యక్షులు నాగు బండి విశ్వేశ్వరరావులు శాలువ కప్పి శుక్రవారం అభినందించారు. నవంబర్ 2 నుండి 7వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే జాతీయస్థాయి ఫెడరేషన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనన్నుట్లు కోచ్ మల్లే శ్వరరావు తెలిపారు.

స్కూల్ గేమ్స్‌లో విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో ఈ నెల 25వ తేదీ నుండి ప్రారంభమైన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నందిగామ డివిజన్ స్థాయి ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ.. క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టు భావనతో ముందుకు సాగితే విజయాలు సహజంగానే వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు, రావూరి విశ్వనాథం, కారుపాటి డేవిడ్, మల్లెబోయిన జ్వాల, పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణలో లోపం ఉండరాదు

- నగర కమిషనర్ ధ్యానచంద్ర



ప్రజాశక్తి-విజయవాడ: పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మహాత్మా గాంధీ రోడ్, సిరీస్ కంపెనీ, రామచంద్ర నగర్, మహానాడు రోడ్, బెంజ్ సర్కిల్ నేషనల్ హైవే సర్వీస్ రోడ్ ప్రాంతాలను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతలో ఎటువంటి లోపం ఉండరాదని పారిశుధ్య నిర్వహణ నిత్యం సక్రమంగా జరుగుతుండాలని, రహదారులన్నీ పరిశుభ్రంగా ఉంచాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని. ఇంటి వద్దనే వ్యర్థాలను సేకరించి సేకరించిన వ్యర్థాలను జిందాల్ ప్లాంట్‌కు తరలించాలని అధికారులను ఆదేశించారు. విజయవాడ నగరాన్ని గుంతల రహిత నగరంగా ఉంచాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎక్కడైనా గుంతలను పరిశీలించిన వెంటనే తగు చర్యలు తీసుకొని ఆ గుంతలను పూడ్చాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కష్టలంక జాతీయ రహదారి వద్ద గల సాయిబాబా గుడి వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్న క్యాంటీన్లో వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగరాదని, అధికారులు ఎప్పటికప్పుడు విజయవాడ నగర పాలక సంస్థ వారు కల్పించిన సౌకర్యాలను పర్యవేక్షిస్తూ ఏమైనా మరమ్మతులు ఉన్నచో వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

తుపాన్ బాధితులకు నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రభుత్వ అప్రమత్తతతోనే ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించ గలిగామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శుక్రవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 2వ డివిజన్, మాచవరం డౌన్, వాణి స్కూల్‌లో మొంథా తుఫాను బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గద్దె రామమోహన్ హజరై బాధితులకు నిత్యావసర సరుకులను స్వయంగా పంపిణీ చేశారు. తుపాను బాధితులకు ప్రతి కుటుంబానికి రూ.3 వేలు, 25 కేజీల బియ్యం బస్తాతో పాటుగా నిత్యవసర వస్తువులను అందచేస్తున్నామని చెప్పారు. సబ్ కలెక్టర్ కావూరి చైతన్య మాట్లాడుతూ తుఫాను బాధితులకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి గాబ్రియేల్, సుఖసాని కృష్ణ ప్రసాద్, రత్నశ్రీ, ముత్యాల కృష్ణ, షేక్ షకీలా బేగం, శ్రీహరి, దుర్గారావు, వెలిశిల సురేష్ బాబు, ఎమ్మార్వో రోహిణి దేవి, సివిల్ సప్లయిస్ శాఖ ఏఎస్‌వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలతో రోడ్ల పైన చెత్త వేసిన వారికి, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ప్రతి శుక్రవారం నిర్వహించే మొబైల్ కోర్టులో 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు, శుక్రవార సర్కిల్-2 కార్యాలయం పరిధిలో శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 11 కేసులపై విచారణ జరిపి వారికి రూ.3,720 జరిమానా విధించారు. మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ సందర్భంగా విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ రోడ్లపై మాట్లాడుతూ చెత్త వేసినా, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్నా మొబైల్ కోర్ట్ చర్యలు తీసుకుంటుందని నగర ప్రజలని హెచ్చరించారు.

మణిపాల్ ఆసుపత్రిలో అవయవదానం

- నలుగురి జీవితాల్లో వెలుగు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

అవయవ దానం ద్వారా ఒక వ్యక్తి నలుగురు జీవితాలలో కొత్త వెలుగును నింపారు. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన సివిల్ ఇంజనీర్ విజయకుమార్ ఆకస్మికంగా ఫిట్స్ వచ్చి ఆసుపత్రికి వెళ్లారు. విజయ కుమార్ ఆరోగ్య పరిస్థితి చూసి అన్ని వైద్య పరీక్షలను నిర్వహించి బ్రెయిన్‌లో రక్త స్రావం అవుతుందని స్థానిక వైద్యులు మణిపాల్ ఆసుపత్రికి తీసుకువెళ్లాల్సిందిగా సూచించారు. మణిపాల్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి బ్రెయిన్ డెడ్‌గా వైద్యులు ప్రకటించారు. దీనితో కుటుంబ సభ్యులు అవయవదానం చేయడానికి ముందుకురావడంతో మణిపాల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో జీవన్ డాన్ ట్రస్టును సంప్రదించి అవయవదానం నిర్వహించినట్లు ఆసుపత్రి డైరెక్టర్ రామాంజనేయ రెడ్డి తెలిపారు. కాలేయం, కిడ్నీ మణిపాల్ ఆసుపత్రిలో అవసరమైన వారికి చికిత్స చేశారు. మరో కిడ్నీ కామినేని హాస్పిటల్‌కు తరలించారు. కార్నియాను ఎల్‌వి ప్రసాద్ ఐ ఆసుపత్రికి తరలించారు.

మున్నేరు కాజ్‌వేపై బురద తొలగింపు

ప్రజాశక్తి-వత్సవాయి

వరదల వలన మున్నేరు కాజ్‌వేపై పేరుకు పోయిన బురద, కాజ్ వేకు అడ్డుపడిన చెట్టు కొమ్మలను శుక్రవారం పెనుగంచిప్రోలు పంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, కార్యదర్శి గొర్రెపాటి శ్యాంకుమార్‌ల ఆధ్వర్యంలో తొలగించారు. అంటువ్యాధులు ప్రభలకుండా గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టారు.

నిజాయితీ అధికారి శ్రీనాధరెడ్డి

- ఉద్యోగ విరమణ సత్కార సభలో పలువురు అధికారులు



ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ ఇంజినీర్ (సిఇ)గా పని చేసి, ఉద్యోగ విరమణ చేస్తున్న ఆర్.శ్రీనాధ్‌రెడ్డి అచంచల నిబద్ధత.. నిజాయితీ కలిగిన వారని ఇఎన్‌సి స్థాయి పలువురు రిటైర్డ్ ఇంజినీర్లు కొనియాడారు. తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీనాధరెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం కార్యక్రమం విఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. దీనికి ఇ.ఎన్.సి పబ్లిక్‌హెల్త్ ఎం ప్రభాకరరావు అధ్యక్షత వహించారు. ఇఎన్‌సి స్థాయి పలువురు రిటైర్డ్ ఇంజినీర్లు, సి.ఇలు, ఇతర అధికారులు మాట్లాడుతూ... పబ్లిక్‌హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్ విభాగాల్లో వివిధ హోదాలలో ఎంతో నిబద్ధతతో, అత్యంత నిజాయితీతో రాయలసీమ జిల్లాలతోపాటు విజయవాడ నగరపాలక సంస్థలో సుధీర్ఘ సేవలందించి, అధికారుల మన్ననలు పొందిన ఇంజినీర్ శ్రీనాధరెడ్డి అని పేర్కొన్నారు. సహచర ఉద్యోగులకు ఆదర్శప్రాయుడిగా, స్ఫూర్తిదాయకుడిగా ఆయన నిలిచారని అన్నారు. విధులు నిర్వర్తించే సమయంలో ఎంతో నిబద్ధతతో పని చేసేవారని పేర్కొన్నారు. శ్రీనాధరెడ్డి ఉన్నత విలువలతో చివరి వరకు పని చేశారని కొనియాడారు. అనంతరం శ్రీనాధ్‌రెడ్డి, ఆయన సతీమణిని పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలకసంస్థ అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) డాక్టర్ చంద్రశేఖర్, రాజేంద్రప్రసాద్ (రిటైర్డ్ ఇఎన్‌సి), చంద్రయ్య (రిటైర్డ్ ఇఎన్‌సి), శివప్రసాదరాజు (రిటైర్డ్ సి.ఇ), గణేష్‌బాబు (సిఇ.రిటైర్డ్), వెంకటేశ్వరరావు (రిటైర్డ్ ఎస్ఇ), సత్యకుమారి (ఎస్ఇ, ఇన్‌చార్జి సి.ఇ, విఎంసి), శ్రీనివాసరెడ్డి (సి.ఇ ఆర్‌అండ్‌బి) మూర్తి (గ్రేడ్-1 కమిషనర్, సిడిఎంఎ), రిటైర్డ్ సి.ఇలు అంకయ్య, ఆదిశేషు, రామమోహన్‌రెడ్డి(ఎస్ఇ అనంతపురం), ధనుంజయ (ఎస్.ఇ), పాండు రంగారావు (రిటైర్డ్ ఎస్ఇ), ఉదయ్ కుమార్ (రైటైర్డ్ ఎస్ఇ), మాజీ కార్పొరేటర్ దోనేపూడి కాశీనాథ్, విఎంసికి చెందిన ఇన్‌చార్జి ఎస్ఇ, సర్కిల్-2 ఇఇ శ్రీనివాసరెడ్డి, ఇఇలు శ్రీనివాస్, సామ్రాజ్యం, చంద్రశేఖర్, సురేఖ, విఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాయన ఆదిబాబు, అధ్యక్షులు వై రాఘవేంద్ర రావు, జాయింట్ సెక్రటరీ ఫణిభూషణ్, విఎంసి అకౌంట్స్ ఆఫీసర్ మూర్తి, పాల్గొన్నారు.

జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాలవ



ప్రజాశక్తి-కంచికచర్ల : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కంచికచర్లకు చెందిన వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాలవ వాసుదేవరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కాలవ వాసుదేవరావు నిరమితులయ్యారు. శుక్రవారం కాలవ వాసుదవరావు తాడేపల్లిలోని జగన్ క్యాంపు కార్యాలయంలో జగన్‌ను కలిసి శాలువాతో సత్కరించారు. వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించినందుకు కాలవ వాసు, మాజీ ముఖ్య మంత్రి జగన్‌కు కతజ్ఞతలు తెలిపారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని వైసిపి రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ రవిచంద్ర, జగ్గయ్యపేట ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు విమర్శించారు. గవర్నమెంట్ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై శుక్రవారం పట్టణంలోని ప్రముఖ కళాశాలలో వైసిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలను చంద్రబాబు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎం.పీ.పీ సంఘాం అధ్యక్షులు మార్కపూడి గాంధీ, రాష్ట్ర చేనేత విభాగ అధికార ప్రతినిధి పెంటి శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, తదితరులు పాల్గొన్నారు.